RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | మంగళవారం 14-7-2026 | సంచిక: 13 | సంఖ్య: 285 | పేజీలు: 4 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక
నేటి ప్రసాదం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
తెలుగు రాష్ట్రాల్లో
విలేకరులు కావలెను.
అర్హతలు:
- పత్రికారంగంలో అసక్తి కలిగి ఉండాలి.
- తెలుగు భాషపై పట్టు ఉండాలి.
- రిపోర్టింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.
- స్థానిక సంఘటనలు వెలికితీసే అవగాహనం ఉండాలి.
- సమాజ సేవ చేయగల ఉత్తహం ఉండాలి.
- అనుభవం లేనివారికి శిక్షణ ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి:
+91 90004 05386



## తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ పిటిషన్
- పోలవరం, కృష్ణా జలాల వినియోగం, బనకచర్ల అంశాలపై దాఖలైన వ్యాజ్యం
- ఏపీ చేపడుతున్న పనులపై స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోరిన తెలంగాణ
- పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలున్నాయన్న ధర్మాసనం
- వాటిని సరిదిద్దకముందే ఏపీకి నోటీసులు జారీ చేయడం కుదరదని స్పష్టీకరణ

2లో

### షాబాద్ ఆరు మర్డర్ల కేసు నిందితుడు

## రాజ్‌కుమార్ మృతి

- కొత్తూరు మండలం పెంజర్లలో మృతదేహం లభ్యం
- మృతదేహం పక్కనే పాయిజన్ బాటిల్
- ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణ
- స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు
- మృతదేహం సమీపంలో విషం బాటిల్ లభ్యం





2లో

## అనుమతుల సాధనే లక్ష్యంగా పనిచేయాలి



- ప్రాజెక్టులు, రవాణా వసతులకు అవసరమైన అనుమతులు సాధించాలి
- ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులకు విజ్ఞప్తులు చేయండి
- పార్టీలకతీతంగా అవసరమైన సమాచారం అందజేస్తాం
- ఎంపీల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్ర విశాల ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు సాగుదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపీలకు పిలుపునిచ్చారు. నీటి పారుదల ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల సాధనపై

## పోక్సో నిబంధనలు దుర్వినియోగం

- ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం
- ప్రేమ జంటలు పారిపోకుండా ప్రభుత్వం ఎలా ఆపగలదని ప్రశ్న



న్యూఢిల్లీ: వయసు ప్రభావంతో ఇళ్లు వదిలి వెళ్లే మైనర్ల(15--18 ఏళ్లు)ను ప్రభుత్వం ఎలా నిలువరించగలదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇటువంటి ఘటనలను పోక్సో చట్టం పరిధిలోకి ఎలా తీసుకురాగలమంది.

2లో



## ‘సింగరేణి భరోసా యాత్ర’ ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

- తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రారంభం
- కిషన్ రెడ్డి, రాంచందర్ రావు సహా పలువురు నేతలతో 2 రోజుల యాత్రకు శ్రీకారం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపణ
- మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని వెల్లడి

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు...

- ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?: మంత్రి కొల్లు రవీంద్ర
- పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శ
- వైసీపీ హయాంలో 63 మత్స్యకార కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపణ
- వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచి అందించిన కూటమి సర్కార్
- జువ్వలదిన్నెలో చిచ్చుపెట్టాలని చూస్తే ఊరుకోబోమని జగన్‌కు హెచ్చరిక



ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరుతో దొంగ

## గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

- 2 ఏళ్లల్లో ఇరిగేషన్ రంగానికి
- రూ.24 వేలకోట్లు ఖర్చు
- ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు
- డబ్బులిచ్చి మరీ గొడ్డలి పార్టీ అరాచకాలు సృష్టిస్తోంది
- పవన్ ను అవమానిస్తున్నారు... వాళ్ల కుటుంబ సభ్యులను కించపరుస్తున్నారు
- పిచ్చుకలంకలో రైతుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ధవళేశ్వరం బ్యారేజీకి రూ.153 కోట్లతో 117 కొత్త గేట్ల వపర్పాటు



సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సోమవారం ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్‌లోని గ్యాప్ 1, గ్యాప్ 2తో పాటు పవర్ హౌస్ నిర్మాణ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, ప్రాజెక్టు ప్రదేశం నుంచే

2లో



## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

- కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్.. హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నామన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ డ్రోన్లు పంపుతోందని ఆరోపణ
- ఇరాన్‌పై రాత్రి సైనిక దాడులు చేశామని వెల్లడి.. జలసంధి భద్రతకు ఇతర దేశాలు డబ్బు చెల్లించాలని డిమాండ్



## బంకిపూర్ లో నాదే గెలుపు...

- నామినేషన్ వేసిన ప్రశాంత్ కిశోర్
- బంకిపూర్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో ప్రశాంత్ కిశోర్
- తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో జన సురాజ్ పార్టీ అధినేత
- ప్రజలు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని వ్యాఖ్య
- బీజేపీ, ఆర్జేడీలతో త్రిముఖ పోటీ నెలకొన్న ఉపఎన్నిక
- అభివృద్ధి, పారదర్శక పాలనే తమ ఎజెండా అని స్పష్టీకరణ

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# ఇక హర్మ్యూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేం హర్మ్యూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళ్లు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. "మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం" అని వివరించారు. ఇకపై హర్మ్యూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. "ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. "మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి" అని ట్రంప్ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మ్యూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

## తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరపు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది. ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.

## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

# అనుమతుల సాధనే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం కోరారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రంవద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఎంపీలకు ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు కేంద్ర ఆర్థికశాఖ అనుమతి అవసరమని, ఎంపీలు ఈ విషయంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విజ్ఞప్తి చేయాలన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్--1, స్వాదీనం, మెట్రో ఫేజ్--2 విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చల సరళిని సీఎం ఎంపీలకు వివరించారు. ఎస్‌బీఐ క్యాప్స్ కన్సల్టెంట్‌గా నియమించే ప్రక్రియ త్వరగా ముందుకు సాగేలా చూడాలన్నారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో 95 శాతం భూ సేకరణ పూర్తయిందని.. ఆ పనుల ప్రారంభానికి, దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉందని సీఎం తెలిపారు. మూసీ పునరుజ్జీవనం పనుల్లో మొదటి దశ టెండర్ల దశకు వచ్చి?చందని సీఎం తెలిపారు. ఈ పనులను అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద తీసుకునే విషయంలో కేంద్ర అప్రూవల్ లెటర్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఎంపీలు ఈ విషయంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేయాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు ఏపీ నిరభ్యంతర పత్రాలు (ఎన్‌ఓసీ) ఇవ్వాల్సి ఉందని ఈ అంశంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడామని వారు సూత్రప్రాయంగా అంగీకరించారని, ఎన్‌ఓసీలు వస్తే వాటికి ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని సీఎం అన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించి 150--151 అడుగుల్లో నిర్మించేందుకు మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో భేటీ అవుదామని ఎంపీలతో సీఎం అన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బెంగళూరు, చెన్నై, ముంబయిలకు వెళ్లే బుల్లెట్ రైళ్లకు సంబంధించి ఎలైన్‌మెంట్లు కొలిక్కివచ్చాయని సీఎం తెలిపారు. -- ఎంపీలకు అవసరమైన సమాచారం అందించడానికి ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కోఆర్డినేషన్‌కు ఐఏఎస్ అధికారి అద్వైత్‌కుమార్ సింగ్‌ను నియమించామని సీఎం చెప్పారు. పెండింగ్ అంశాలకు సంబంధించి ఏ సమాచారం కావాలన్నా ఎంపీలు ఆయన దగ్గర నుంచి తీసుకోవచ్చని సూచించారు. అన్ని పార్టీల ఎంపీలను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఎంపీల కన్వీనర్ డాక్టర్ మల్లు రవికి సీఎం సూచించారు.

# పోక్సో నిబంధనలు దుర్వినియోగం

టీనేజీ అమ్మాయిలు తమ భాగస్వాములతో కలిసి వెళ్లిపోతుండగా, కేవలం పరువు కోసం తల్లిదండ్రులు క్రిమినల్ కేసులు పెడుతున్నారని, దీంతో కోర్టులు వారిని నిర్దోషులుగా విడుదల చేయాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసులు పోక్సో కిందికే వస్తాయా అనేదే అసలు ప్రశ్న అని పేర్కొంది. పరస్పర అంగీకారంతో కూడిన లైంగిక సంబంధాలను నెరిపే టీనేజర్ల విషయంలో పోక్సో చట్టంలోని నిబంధనలు దుర్వినియోగం చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. కౌమార దశలోని పిల్లల గోప్యత, హక్కుల రక్షణపై అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా చేపట్టిన కేసును జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం సోమవారం విచారించింది. పిల్లలపై లైంగిక దాడులు, దోపిడీలను నిరోధించడమే పోక్సో చట్టం ఉద్దేశమని తెలిపింది.

**ఈ కేసు ఓ ఉదాహరణ..**

విచారణ సందర్భంగా అమికస్ క్యూరీ, సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపించారు. బెంగాల్‌కు చెందిన ఒక బాలిక 25 ఏళ్ల వ్యక్తితో వెళ్లిపోయిన కేసుపై కోర్టు నియమించిన కమిటీ నివేదికను ఆమె ప్రస్తావించారు. టీనేజ్ అమ్మాయిలు సంబంధాల్లో చిక్కుకోకుండా తమ లైంగిక కోరికలను నియంత్రించుకోవాలంటూ 2023లో కలకత్తా హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పు నేపథ్యంలో ఈ కేసు ప్రారంభమైంది. న్యాయవాది మాధవి ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ వివాదం పరిష్కారమైందని, ప్రస్తుతం ఆ యువతి తన భర్త, బిడ్డతో సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో నిబంధనల్లోని లోపాలకు ఈ కేసు ఓ ఉదాహరణ అని చెప్పారు. ఇష్టపూర్వక సంబంధాలలో ఉన్న టీనేజర్లను పోక్సో కింద జైలుకు పంపుతున్నారని ఆమె ఎత్తిచూపారు. అయితే, పోక్సో చట్టం కింద మైనర్లకు కొన్ని పునరావాస చర్యలు పొందే అర్హత ఉందని ఆమె తెలిపారు. ఈ చట్టంపై యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు.

# గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ వర్చువల్ సమీక్షలో వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్థిక శాఖ అధికారులు పాల్గొన్నారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం రూ.35,313 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతి సహా ఇతర ప్రాజెక్టుల వివరాలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా, ఏపీఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



నీటిపారుదల అభివృద్ధి సంస్థ) ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1023 సాగునీటి పథకాల పునరుద్ధరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. రూ.3,883 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ పనుల ద్వారా సుమారు 8.42 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా నీరందుతుందని అధికారులు అంచనా వేశారు. దీంతో పాటు, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ఆధునీకరణ కింద మన్యం, విజయనగరం జిల్లాల్లో ప్రత్యేక పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. భూగర్భ జలాలను పెంచేందుకు ఉద్దేశించిన 'జలధార' కార్యక్రమంపై కూడా సీఎం సమీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా 100 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 11,133 చెరువులు, ఫీడర్ ఛానళ్లను అభివృద్ధి చేసినట్లు అధికారులు వివరించారు. ఈ పనులను వీబీజీ రామ్ జి సంస్థ ద్వారా చేపట్టాలని, జలధార పనుల కోసం ప్రతి జిల్లాకు తక్షణమే రూ.2 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించారు. కాగా, ఈ ఏడాది దేశంలోనే అత్యధికంగా రూ.2500 కోట్లను ఉపాధి హామీ పథకం కింద ఖర్చు చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తెచ్చారు.

# బంకిపూర్‌లో నాదే గెలుపు...

బీహార్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ (పీకే) తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతుండడం తెలిసిందే. బంకిపూర్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికల్లో ఆయన పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన సోమవారం నాడు పాట్నా కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ సీనియర్ నాయకులు, మద్దతుదారులతో కలిసి వచ్చి ఆయన తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మీడియాతో మాట్లాడుతూ, ఉపఎన్నిక ఫలితంపై ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రచారానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని, ఓటర్లు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సంప్రదాయ రాజకీయాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందువల్ల ఈ పోటీ తమకు ఏమాత్రం కష్టం కాదని తెలిపారు. ఈ ఎన్నికల తీర్పు రాష్ట్రంలో రాజకీయ మార్పుకు నాంది పలుకుతుందని, జన్ సురాజ్ విజన్ పట్ల పెరుగుతున్న మద్దతుకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని ప్రశాంత్ కిశోర్ విశ్వాసం వ్యక్తం చేశారు. బంకిపూర్ ప్రజలు కుల సమీకరణాలు, పాత రాజకీయాలకు బదులుగా అభివృద్ధి, సుపరిపాలన ఆధారిత రాజకీయాలను కోరుకుంటున్నారని పీకే పేర్కొన్నారు. నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలనే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు. బీహార్‌లో అత్యంత ఆసక్తికరంగా మారిన ఈ ఉపఎన్నికలో బీజేపీ, ఆర్జేడీ వంటి ప్రధాన పార్టీలు కూడా తమ అభ్యర్థులను నిలబెట్టాయి. దీంతో ఇక్కడ త్రిముఖ పోరు నెలకొంది.

# షాబాద్ ఆరు మర్డర్ల కేసు నిందితుడు రాజ్‌కుమార్ మృతి



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షాబాద్ ఆరు మర్డర్ల కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్ మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ఓ వెంచర్ వద్ద అతని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ గ్రామం అతని మేనమామ స్వగ్రామంగా తెలుస్తోంది. రాజ్‌కుమార్ మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే డయల్-100కు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, మృతదేహం సమీపంలో విషం బాటిల్ కనిపించినట్లు సమాచారం. రాజ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. జులై 10వ తేదీ అర్ధరాత్రి రాజ్‌కుమార్ ఆరుగురిని హత్య చేశాడు. అతడిపై ఈ ఏడాది మే 16న పోక్సో కేసు నమోదైంది. బెయిల్‌పై విడుదలైన అతడు మొదట తనపై ఈ కేసు పెట్టిన బాలిక తల్లి, నాయనమ్మలను చంపాడు. తరువాత బాలికను అక్కడ నుంచి దైవాలగూడ అనే మరో గ్రామానికి తీసుకువెళ్లి అక్కడ చెరువు దగ్గర ఆమెను గొంతుకోసి చంపాడు. తరువాత అదే గ్రామంలోని తన ఇంట్లో భార్య, ఇద్దరు పిల్లలను చంపాడు. అరగంటలో ఆరు హత్యలతో సంచలనం సృష్టించిన అతడి కోసం పోలీసులు 12 బృందాలతో తీవ్రస్థాయిలో వేట సాగించారు. అయితే, చివరికి అతడు ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది.

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు...

(మొదటి పేజీ తరువాయి)

నాటకాలు ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారుల కడుపు కొట్టి, వారి నోటికాడి కూడు లాక్కున్న జగన్ రెడ్డి.. ఇప్పుడు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం సముద్ర తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించిందని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన మత్స్యకారుడు చిన్నా అందించిన సమాచారంతో 72 గంటల పాటు గాలించినా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదన్నారు. కోస్ట్ గార్డ్, త్రీ-మెన్ కమిటీ నివేదికల ఆధారంగా వారు మరణించినట్లు నిర్ధారించి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటనను కూడా జగన్ రాజకీయం చేస్తున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. "ప్రభుత్వం బాధితులకు కొండంత ధైర్యాన్నిస్తే.. మీరు శవ రాజకీయాలు చేయడానికి వెళ్తున్నారా?" అని ప్రశ్నించారు. గతంలో వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు కాలి బూడిదైతే కనీసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి ఆదుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు అండగా నిలుస్తోందని రవీంద్ర వివరించారు. వేట నిషేధ భృతిని ఏకంగా రూ. 20,000కి పెంచి, రూ. 258 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారుల చెరువుల హక్కులను కాలరాసేందుకు జగన్ తెచ్చిన దుర్మార్గపు జీవో నెం. 217ను రద్దు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

## గురుకుల పాఠశాలలో నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే అమిలినేని

### జియాలాజిస్ట్ ను పంపి వెంటనే బోరు వేయించేలా ఏర్పాటు..

### తక్షణం స్పందించి స్వంతంగా ట్యాంకర్ల ద్వారా నీటి వసతి కల్పించిన ఎమ్మెల్యే అమిలినేని

గత రెండు రోజులుగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్న కంబదూరు మండలం తిమ్మాపురం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబురు ఉదయమే స్థానిక, మండల నాయకులను పంపి పరిస్థితి అడిగి తెలుసుకోవడమే కాకుండా తక్షణం స్పందించి ట్యాంకర్లు పంపి నీటిని అందించడం జరిగింది.బోరు వేయించే వరకు నీటిని ట్యాంకర్ల ద్వారా అందించామని స్కూల్ కమిటీ చైర్మన్ కు చెప్పడం జరిగింది. కేవలం అక్కడితోనే ఆగకుండా శాశ్వత పరిష్కారం చూపేల జియాలాజిస్ట్ ను పంపి ఒకటి కాకుండా మూడు లేదా నాలుగు బోరు పాయింట్లు పెట్టించాలని, పాయింట్ పెట్టిన వెంటనే బోరు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది..విద్యార్థునులకు ముందు ముందు నీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని తెలియజేశారు..

## ప్రత్యర్థులకు పనిచేసిన కంపెనీకి కాంట్రాక్టులు ఇస్తున్నారు: ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం:** కూటమి ప్రభుత్వం పై గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. నా ప్రత్యర్థులతో కలిసి పనిచేసిన పారిశ్రామిక వేత్తలకు పెద్ద పీట వేస్తున్నారని ఆరోపించారు. కేఎంవీ అనే సంస్థకు ఎయిర్ పోర్టు టెర్మినల్ కాంట్రాక్ట్ ఇవ్వడం పై యార్లగడ్డ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రత్యర్థులతో యుద్ధం చేస్తే నాకిచ్చే గిఫ్ట్ ఇదేనా. ప్రత్యర్థులకు పనిచేసిన కంపెనీకి కాంట్రాక్టులు ఎలా కట్టబెడతారు..ఇది క్షమార్హం. నా రెక్కల కష్టం ఖర్చు చేస్తే మీరు నన్ను అవమానాల పాలు చేస్తారా. నా నియోజకవర్గంలో అవినీతి జరిగితే కచ్చితంగా ఎండగడతా .. ఎవరినీ ఉపేక్షించను. నన్ను ఏరోజూ కలవని వారు ఈ రోజు టిడిపి పార్టీ అని చెప్పుకుంటున్నారు.. కోటి , రెండు కోట్ల విరాళాలు ఇచ్చి పనులు చేయించుకునే వారికి చరమగీతం పాడాలి. గన్నవరంలో నా హక్కుల విషయంలో నేను రాజీ పడను. ప్రోటోకాల్ పరంగా నాకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకపోతే ఊరుకునేది లేదు. త్వరలో కార్యకర్తల మీటింగ్ పెడతా ... ఆరోజు అన్నీ మాట్లాడతా. కూటమి నేతలందరినీ ప్రశ్నిస్తున్నా. ఎన్నికల ముందు వచ్చిన వాడు పార్టీనా. అధికారంలోకి వచ్చాక వచ్చిన వాడు పార్టీనా అని నిలదీసారు.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా"

పెద్దపల్లి: పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాన్లీ, పల్లవి, మల్లారెడ్డి యూనివర్సిటీ, జ్యోతిష్మతి, ఐఐటిసి తదితర ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని సుమారు 100 వినూత్న ప్రాజెక్ట్ ప్రతిపాదనలు సమర్పించా రు. సమాజానికి ఉపయోగప డే నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిష్కారాలను విద్యార్థులు ప్రదర్శించగా, నిపుణులైన జడ్జీలు పారదర్శకంగా వాటిని పరిశీలించి మూల్యాంకనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు బృందాల కు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. అ లాగే మెరిట్ జాబితాలో ఎంపికైన వినూత్న ఆలోచనలను భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎం ఎస్ ఎంఈ ఐడియా హాకథాన్ 6.0కు సిఫారసు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. అశోక్ కుమార్ వూట్ల మాట్లాడుతూ, తమ కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ దాసరి మమతారెడ్డి ఆధ్వర్యంలో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ఇటీవలే భారత ప్రభుత్వ ఎం ఎస్ ఎంఈ శాఖ ద్వారా ఇంక్యుబేషన్ సెంటర్ మంజూరైందన్నారు. విద్యార్థు ల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేందు కు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆవిష్కరణలకు ట్రినిటీ ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా భారత ప్రభుత్వ సహకారంతో రూ.15 లక్షల వరకు గ్రాంట్ పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. మణి గణేష్, ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ శ్రీ అశోక్ ప్రభాకర్, జడ్జిలుగా డా. కౌండిన్య, డా. సమ్మ య్య , డాక్టర్ రామ్మోహన్, విద్యాసాగర్ సుప్రియ, భాష, మరియు విభాగ అధిపతులు పాల్గొని విద్యార్థులకు విలువై న సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మణుగూరు ప్రధాన రహదారిపై భారీ గుంతలు వెంటనే పూడ్చాలి

### జిల్లా కలెక్టర్‌కు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ వినతి

**భద్రాద్రి కొత్తగూడెం:** మణుగూరు పట్టణ ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను అత్యవసరంగా పూడ్చడంతో పాటు శాశ్వతంగా నాణ్యమైన బీటీ (దీ) రహదారి నిర్మాణం చేపట్టాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ జిల్లా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మణుగూరు ప్రధాన రహదారిలో సురక్ష బస్ స్టాండ్ సమీపంలోని గిరిజన స్టోర్ ఎదురుగా, అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో, అశోక్‌నగర్ పెట్రోల్ బంక్ ముందు రహ దారి పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రహదారి పట్టణంలో అత్యం త రద్దీగా ఉండే ప్రధాన మార్గమని, ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, విద్యా ర్థులు, ఉద్యోగులు, సింగరేణి కార్మికులు, అత్యవసర సేవల వాహనాలు, ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనా లు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నాయని తెలిపారు. గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోవ డం, ఆటోలు, కార్లు ఇతర వాహనాలు ప్రమాదాలకు గురవడం తరచుగా జరుగు తోందన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతోంద ని పేర్కొన్నారు. ఇప్పటికే పలువురు గాయపడగా, భవిష్యత్తులో ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉన్నందున సంబం ధిత అధికారులు వెంటనే స్పందించాలని ఆమె కోరారు.

## ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్, జులై 13 నేటి ప్రస్థానం న్యూస్:** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు.సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ వార్డు కార్యాలయంలో జరుగుతున్న సర్ ప్రక్రియను జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడంలోనూ అదే విధంగా పూరించిన ఫారాలను తీసుకోవడంలోనూ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఫారాలు పూరించడంలో ఓటర్ల సందేహాలను నివృత్తి పరుస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే తీసుకున్న ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సూపర్వైజర్లకు అందించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. రోజువారీ టార్గెట్ ను ఏ విధంగా పూర్తి చేయాలో అవసరమైన సలహాలు సూచనలు కలెక్టర్ బిఎల్ఓలకు ఇచ్చారు. అనంతరం కోంపల్లిలో నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ మరియు డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఓటర్ల తో నేరుగా మాట్లాడుతూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాలను ఏ విధంగా పూరించాలనే అంశంపై అవగాహన కల్పించారు.

## ప్రముఖ గాయని జానకమ్మకు మిర్యాలగూడ కళాకారుల ఘన నివాళి



**మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య పార్క్‌లో ప్రముఖ సినిగాయని ఎస్.జానకికి సోమవారం స్థానిక కళాకారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జానకి తెలుగు సినీ సంగీతానికి అందించిన విశిష్ట సేవలను కళాకారులు స్మరించుకున్నారు.కళాకారులు మాట్లాడుతూ, మధురమైన గానంతో కోట్లాది మంది సంగీతాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గానకోకిల ఎస్. జానకి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆలపించిన వేలాది పాటలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఆమె గానమాధుర్యం తెలుగు సంగీత చరిత్రలో ఎప్పటికీ చెరగని ముద్రగా నిలుస్తుందన్నారు. ఏలె సత్యనారాయణ, కందుకూరి సుదర్శన్, జకినాలపల్లి శ్రీనివాసచారి, వీరప్రతాప్, ఎం. సత్యనారాయణచారి, గుంటోజు సత్యనారాయణ, డాక్టర్ జె.రాజు, కస్తూరి ప్రభాకర్, డాక్టర్ పసుపులేటి సుజాత, కాట్రావత్ సరస్వతి, ఆచంట శైలజ, అరుణ, ఆదిమల్ల ఎల్లయ్య, సత్యనారాయణ, కె.జ్యోతి, ఉపేంద్రచారి, చీదళ్ల యాదయ్య, జానకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమం అనంతరం జానకి ఆలపించిన ఎన్నో చిరస్మరణీయ గీతాలను కళాకారులు ఆలపిస్తూ ఆమెకు సంగీత నివాళి అర్పించారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

### గోదావరి నీళ్లు సముద్రంలోకి వెళ్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

### కేసీఆర్ కీర్తిని దెబ్బతీసేందుకే కుట్ర జరుగుతోందని వ్యాఖ్య

### వెంటనే నీటిని ఎత్తిపోయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరిక



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు కుమ్మక్కయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొంటున్న తరుణంలో, గోదావరి జలాలను ఉద్దేశపూర్వకంగానే సముద్రం పాలు చేస్తూ రైతులను ఇబ్బందుల్లోకి నెడుతున్నారని ఆయన మండిపడ్డారు.సోమవారం కరీంనగర్ జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని సందర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వేల టీఎంసీల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి వెళ్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోవడమే కాకుండా, హైదరాబాద్, కరీంనగర్ వంటి ప్రధాన నగరాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గోదావరికి వరద ప్రవాహం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నీటిని విజయవంతంగా ఎత్తిపోస్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మరమ్మతులు పూర్తయినప్పటికీ, కేవలం రాజకీయ దురుద్దేశంతో ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదికను సాకుగా చూపి తెలంగాణ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం లేదని ఆరోపించారు.

## జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

### సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్,రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన సభ





**పటాన్ చెరు:** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు రామారావు, ఆశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి,మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్, జిల్లా జనరల్ సెక్రెటరీ రుమాండ్ల అనిల్ కుమార్,, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కే శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జనరల్ సెక్రెటరీ బసవేశ్వర్, జిల్లా సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఈసీ సభ్యులు సయ్యద్ మజీద్ అలీ, మైకోటి శ్రీనివాస్ లను నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ... ప్రతి సమస్యలను పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందన్నారు. అక్రడేషన్ ఇళ్ల స్థలాల హెల్త్ కార్డుల సంబంధించినటువంటి అన్నిటి పైన ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీకి మనందరి సమస్యలను తెలియపరుస్తానన్నారు.త్వరలో జర్నలిస్ట్ ల కు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ ఉంటుందన్నారు. జర్నలిస్ట్ లు సంఘటీతంగా ఉండాలన్నారు. బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టుల రామారావు, రమేష్, అశ్వక్, రాజశేఖర్ లు సంఘ సభ్యులందరికీ సన్మానితులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## మేడిగడ్డపై చర్చకు సిద్ధమా? మంత్రి ఉత్తమ్‌కు జగదీశ్ రెడ్డి సవాల్

**తెలంగాణలోని కాంగ్రెస్ ఒక 'హైబ్రిడ్ కాంగ్రెస్' అని జగదీశ్ రెడ్డి విమర్శ**

**కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దిగజారిందని ఆరోపణ**

**మేడిగడ్డపై సూచనలిచ్చిన ఇంజనీర్లను సీఎం బెదిరించారని ఫైర్**

**రాష్ట్రంలో నేరాలు 50 శాతం పెరిగాయన్న జగదీశ్ రెడ్డి**

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి బీజేపీ ఏ విధంగా అన్యాయం చేస్తోందో, కాంగ్రెస్ సైతం అదే బాటలో పయనిస్తోందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఆయన 'హైబ్రిడ్ కాంగ్రెస్'గా అభివర్ణించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని జగదీష్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి, రాష్ట్రాన్ని ధాన్య ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. కానీ, నేడు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై సూచనలు చేసిన రిటైర్డ్ ఇంజనీర్లను జైల్లో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెదిరించడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. నీటి నిల్వలపై అవగాహన లేకుండా వ్యవహరిస్తే భద్రాచలం వంటి ప్రాంతాలకు వరద ముప్పు తప్పదని హెచ్చరించారు. ఈ అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నారా? అని జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో నేరాలు 50 శాతం పెరిగాయని, ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం అధికార పార్టీకి లేదని విమర్శించారు. ఇంజనీర్లపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల పట్ల డీజీపీ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ

**పనులను ప్రారంభించిన చంద్రబాబు**

**గత వైసిపి బ్యారేజీని నిర్లక్ష్యం చేసిందని విమర్శ**

రాజమహేంద్రవరం,జూలై13(ఆర్ఎన్ఎ): మూడు జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సోమవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి తెదేపా ప్రభుత్వం అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెల నాటికి కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. బ్యారేజీని గొడ్డలి పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాటన్ బ్యారేజీ గేట్లను మార్చలేదని.. కొట్టుకుపోయినా పట్టించుకోలేదంటూ వైసీపీపై మండిపడ్డారు. గోదావరి పుష్కరాలకు ముందే బ్యారేజీ గేట్లను పునరుద్ధరణ చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌లో 72 శాతం పనులను పూర్తి చేశామని.. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని సీఎం తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నా యన్నారు. పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. రెండేళ్లలో సాగునీటి కోసం రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని.. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతే మరమ్మతులు చేశామని చెప్పుకొచ్చారు. పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి 24 గంటల్లో డబ్బులు జమ చేశామన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అభిమానులు ఎక్కువని అన్నారు. పవన్ భుజానికి శస్త్ర చికిత్స జరిగిందని.. ముంబై వెళ్లి ఆయనను పరామర్శించినట్లు తెలిపారు. ఆరోగ్యం కుదుటపడ్డాకే విధుల్లోకి రావాలని పవన్‌కు చెప్పానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

## స్వలాభం కోసం కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

**ఎన్టీఆర్ ప్రాపకం కోసమే కొడుక్కు తారకరామారావు పేరు**

**భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపాటు**

హైదరాబాద్,జూలై13: కెసిఆర్ రాజకీయ జీవితమంతా పాప పంకిలమేనని, అవసరానికి తగ్గట్లుగా ఊసరవెల్లి తీరులో నడిచిన ఘనుడని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టికెట్ కోసం కొడుకు పేరు మార్చిన ఘనత కేసీఆర్ ది అంటూ వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌ను కాకా పట్టేందుకు కొడుకు పేరును తారకా రామారావు అని పెట్టుకున్నాడని అన్నారు. మంత్రి పదవి రాలేదనే కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చారన్నారు. చంద్రబాబు కూడా మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారని అన్నారుపార్టీ పెట్టి ఎలక్షన్లు, కలెక్షన్లు చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రక్తదాహం, ధనదాహం, అధికార దాహం ఉందని విమర్శించారు. అందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి పరిమితం చేశారన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ తెలిపారు. తెచ్చింది కాంగ్రెస్ నేతలన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి బలిదానాలకు బీఆర్ఎస్ కారణమైందని అంటూ ఆరోపించారు. పిట్ట కథలు చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు.

# షాబాద్ హత్యల కేసులో.. రాజ్‌కుమార్ కిరాతకంపై విస్తుపోయే నిజాలు!

- షాబాద్ ఆరు హత్యల కేసులో వెలుగులోకి సంచలన విషయాలు
- విడాకులు కోరిన భార్య, పిల్లలను హత్య చేసిన రాజ్ కుమార్
- జూదం, బెట్టింగులకు బానిసై రూ.2 కోట్ల అప్పులు
- విచ్చలవిడి జీవితానికి అడ్డువస్తుందనే దారుణానికి పాల్పడ్డ నిందితుడు



షాబాద్‌లో ఆరుగురి హత్య కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విచ్చలవిడి జీవితానికి, జల్సాలకు అడ్డు వస్తుందనే కారణంతోనే నిందితుడు రాజ్ కుమార్ తన భార్య సరిత, ఇద్దరు పిల్లలను అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అతని వేధింపులు భరించలేక విడాకులు కావాలని అడగటమే ఈ దారుణానికి ప్రధాన కారణంగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ హత్యల కోసం నిందితుడు ముందుగానే పక్కా ప్రణాళిక వేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు, కుటుంబసభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాజ్ కుమార్ ఇంటర్ చదివే రోజుల్లో తనకంటే ఆరేళ్లు పెద్దదైన సరిత వద్దకు ట్యూషన్‌కు వెళ్లేవాడు. ఆ పరిచయంతో ఆమెను ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టాడు. ఈ విషయం తెలియడంతో సరిత తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూడటం ప్రారంభించారు. అయితే, రాజ్ కుమార్ ఆ సంబంధాలను చెడగొడుతూ వచ్చాడు. చివరికి 2018లో సరితను పెళ్లి చేసుకున్నాడు. డ్రైవర్‌గా పనిచేసే రాజ్ కుమార్ కాలక్రమేణా బెట్టింగులు, జూదం, మద్యం వంటి వ్యసనాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఏకంగా రూ.2 కోట్ల వరకు అప్పులు చేశాడు. అప్పుల వాళ్ల ఒత్తిడి పెరగడంతో ఆత్మహత్య చేసుకుంటానని తల్లిదండ్రులను బెదిరించి, కొంత పొలం అమ్మించి అప్పులు తీర్చాడు. ఆ తర్వాత కూడా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. మిగిలిన పొలాన్ని కూడా తల్లిదండ్రులను నమ్మించి అమ్మేసి ఆ డబ్బుతో జల్సాలు చేశాడు. నిత్యం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య సరితను తీవ్రంగా వేధించేవాడు. అతని టార్చర్ భరించలేని ఆమె, విడాకులు ఇవ్వమని కోరింది. దీంతో తన విచ్చలవిడి జీవితానికి భార్య అడ్డుగా ఉందని భావించిన రాజ్ కుమార్, ఆమెపై తీవ్రమైన పగ పెంచుకున్నాడు. ముందస్తు ప్రణాళిక ప్రకారం శుక్రవారం రాత్రి భార్య సరిత, ఇద్దరు పిల్లలను దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేసి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.


## బనకచర్లపై నోటీసులు ఇవ్వడం కుదరదు

**తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం స్పష్టీకరణ.. పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడి**

న్యూఢిల్లీ,జూలై13: పోలవరం, గోదావరి నీటి వినియోగం, బనకచర్ల అనుసంధానం అంశాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ వేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వాలని, ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. లోపాలు సరిదిద్దే వరకు విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. 15 మంది ప్రతివాదులు ఉన్నారని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. లోపాలు సరిదిద్దాక విచారణలో మిగతా అంశాలు పరిశీలిస్తామని కోర్టు పేర్కొంది. పిటిషన్‌పై విచారణ జరపకుండా నోటీసులివ్వలేమని తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ సందర్భంగా, ఈ పిటిషన్ నిబంధనలకు విరుద్ధంగా లిస్ట్ అయ్యిందంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒరిజినల్ సూట్ విషయంలో నిబంధనల ప్రకారమే విచారణకు రావాలని స్పష్టం చేసింది.రిజిస్ట్రీ రూల్స్ ప్రకారం ఇటువంటి ఒరిజినల్ సూట్ పిటిషన్‌ను ముందుగా చాంబర్ జడ్జి ముందు దాఖలు చేయాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆ ప్రక్రియ పూర్తికాకముందే ప్రతివాదులకు నోటీసులు ఇవ్వకుండా నేరుగా బెంచ్ ముందుకు విచారణకు రావడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అయితే, అప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన వాదననూ సుప్రీంకోర్టు పట్టించుకోలేదు.

## జాడలేని వర్షాలు...ముఖం చాటేసిన మబ్బులు


**మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**



హైదరాబాద్:తెలంగాణలో జులై నెలలోనూ ఎండలు తీవ్రత మళ్లీ మెల్లగా పెరుగుతోంది. వర్షాలు ముఖం చాటేయంతో ఎండలు కొనసాగుతున్నాయి. సాధారణంగా ఈ కాలంలో వర్షాలు కురవాల్సి ఉండగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగాయి. జులై రెండో వారంలోనూ సాధారణం కంటే సుమారు 3.5 డిగ్రీల సెల్సియస్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పగటి వేళల్లో ఎండ తీవ్రత పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, వచ్చే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్య సమస్యలున్న వారు అవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. అలాగే తగినంత నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం, ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు

- వైసీపీ నేత సీదిరి అప్పలరాజు కుమారుడు అరవ్ లొంగుబాటు
- పలాసలో జరిగిన బైక్ యాక్సిడెంట్‌లో కాపరి మృతి
- తొలుత స్నేహితుడిని నిందితుడిగా చూపించే ప్రయత్నం
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అరవ్‌ను గుర్తించిన పోలీసులు
- న్యాయవాదులతో కలిసి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన అరవ్



శ్రీకాకుళం జిల్లాలోని పలాసలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు అరవ్ సోమవారం పోలీసుల ఎదుట లొంగిపోయాడు. తన న్యాయవాదులతో కలిసి అతడు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోవడంతో, పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, జూలై 10వ తేదీ రాత్రి పలాస పారిశ్రామిక ప్రాంతం సమీపంలోని పాత జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. అరవ్ అతివేగంతో నడుపుతున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఢీకొని, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న దానయ్య (45) అనే గొర్రెల కాపరి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే అరవ్‌ను కొందరు వ్యక్తులు ఒక కారులో అక్కడి నుంచి తరలించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు తొలుత అరవ్ స్నేహితుడు సిద్ధార్థ్ తానే ప్రమాదానికి కారణమని పోలీసుల ముందు లొంగిపోయాడు. దీంతో పోలీసులు అతనికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. అయితే, దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని పెట్రోల్ బంక్‌లో అరవ్ ఒంటరిగా బైక్‌లో పెట్రోల్ నింపుతున్న సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. దీంతో అసలు నిందితుడు అరవ్ అని నిర్ధారించుకున్నారు. ప్రజల నుంచి ఒత్తిడి పెరగడం, సాక్ష్యాధారాలు స్పష్టంగా ఉండటంతో అరవ్ లొంగిపోక తప్పలేదు. కాగా, కేసును నీరుగార్చే ప్రయత్నం జరిగిందా అనే కోణంలో ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు.

## ఆమ్లెట్ గొడవ ప్రాణం తీసింది..

**శ్రీకాకుళంలో అత్త వేధింపులతో కోడలు ఆత్మహత్య**

**అత్తాకోడళ్ల మధ్య తలెత్తిన చిన్న వివాదమే ప్రాణం తీసిన వైనం**

**అత్త వేధింపులు, భర్త మౌనం వహించడమే కారణం**

**తీవ్ర మనస్థాపంతో కోడలు ఉరేసుకుని బలవన్మరణం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అత్తాకోడళ్ల మధ్య తలెత్తిన ఓ చిన్న గొడవ చినికి చినికి గాలివానలా మారి, ఓ వివాహిత ప్రాణాలు తీసుకునేంత దారుణానికి దారితీసింది. ఆమ్లెట్ విషయంలో మొదలైన వివాదం, అత్త వేధింపులు, భర్త మద్దతు కరవవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ హృదయ విదారక ఘటన శ్రీకాకుళం నగరంలోని ఆదివారంపేటలో జరిగింది.పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఆదివారంపేటకు చెందిన కోనాడ నాగరాజు స్థానిక వస్త్ర దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అతనికి పొందూరు మండలం బొడ్డేపల్లికి చెందిన షర్మిల (26)తో ఏడాది క్రితం వివాహం జరిగింది. వివాహం తర్వాత దంపతులు ఉమ్మడి కుటుంబంతో కలిసి ఆదివారంపేటలోనే నివసిస్తున్నారు. అయితే, పెళ్లయిన నాటి నుంచి అత్త దమయంతికి, కోడలు షర్మిలకు మధ్య తరచూ చిన్న చిన్న విషయాలకే గొడవలు జరుగుతుండేవి.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/